సామాజిక తత్వవేత్త

# బి.ఎస్. రాములు రచనలు

# భావజాల పరిణామం

జీవితం ○ తత్వశాస్త్రం



సంపాదకులు

**డా॥ మొయిలి శ్రీరాములు**

M.A, M.Phil, Ph.D

సామాజిక తత్వవేత్త

# బి.ఎస్.రాములు రచనలు

# భావజాల పరిణామం

## దళిత బహుజన సాహిత్య యుగం

సంపాదకులు :

**డాక్టర్ మొయిలి శ్రీరాములు**

M.A., T.P.T., B.Ed., M.Phil., Ph.D., SLET.

ప్రచురణ

**విశాల సాహిత్య అకాడమి**

హైదరాబాద్ 500 013.

2011

# భావజాల పరిణామం

దళిత బహుజన సాహిత్య యుగం

**బి.ఎస్.రాములు**

**Ph. 9391036987**

e-mail : bsramulu@gmail.com

blog : bsramulu google : bsramulu

సంపాదకులు :

**డాక్టర్ మొయిలి శ్రీరాములు** తెలుగు పండిట్

జవహర్ నవోదయ విద్యాలయ

చొప్పదండి, కరీంనగర్ జిల్లా - 505415

ఫోన్ : 9509703278

ప్రథమ ముద్రణ : 2011

© హక్కులు రచయితవి

కవర్ ఫోటో : సుధాకర్, 9849084999

డిటిపి : ఏవిఎమ్ గ్రాఫిక్స్, 9440096321

ప్రింటింగ్ : కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్.

Publishers & Distributors:

**Vishala Sahitya Acadamy**

2-2-186/53/5, Rama Krishna Nagar,

Bagh Amberpet, Hyderabad - 500 013

& : 09391036987

**Rs. 90 /-**

## విషయ సూచిక

సంపాదకీయం : **డా॥ మొయిలి శ్రీరాములు** **7**

**చారిత్రక పత్రాలు**

దళిత మేధావుల్లారా! సాహిత్య కళాకారుల్లారా! ఒకే వేదికపైకి రండి!! 23

6-12-92న కరీంనగర్‌లో జరిగిన దళిత సాహిత్యంపై రాష్ట్రస్థాయి సదస్సు 27

అరసం 11వ రాష్ట్ర మహాసభలకు సందేశం 33

దళిత సాహిత్య గర్జన 36

దళిత రచయితల, కళాకారుల మేధావుల ఐక్యవేదిక ప్రథమ రాష్ట్ర మహాసభలు 41

దరకమే ఐక్యవేదిక చిత్తు ప్రణాళిక 43

**సైద్ధాంతిక పత్రాలు**

స్వదేశీ సిద్ధాంతకారులకు ప్రత్యేక అవకాశాలు 46

ఇది మానవ హక్కుల పోరాటం 50

దళిత స్త్రీ సాహిత్యం- ఆవశ్యకత 55

అరసం, విరసం దరకమే ఐక్యవేదిక 66

విప్లవ, దళిత, స్త్రీ వాదాలు 72

దళితసాహిత్యం - ఒక ఆత్మవిమర్శ 76

జాతుల సమస్య - చిన్న రాష్ట్రాలు 81

గతితర్క తత్వదర్శన భూమిక 85

వజ్రాయుధం 88

**భావజాల పరిణామం - ఒక సమీక్ష**

నిర్మాణం- రాజ్యం- పర్టిక్యులర్ యూనివర్సల్ 92

భావజాల యుద్ధమా? భావజాల పరిణామమా? 101

బి.ఎస్.రాములు జీవిత పరిచయం - రచనలు 153

# దళిత రచయితల కళాకారుల మేధావుల ఐక్యవేదిక
## నేపథ్యం

**- బి.ఎస్. రాములు.**

ఆం.ప్ర. దళిత రచయితల మేధావుల, కళాకారుల ఐక్యవేదిక 1992లో ఏర్పడింది. 1990 నుండి దీని నిర్మాణం గురించి ఎక్కడికక్కడ ప్రయత్నాలు మొదలయ్యాయి. కారంచేడు, చుండూరు, దళిత మహాసభ ఉద్యమాలు దేశంలో సైద్ధాంతిక రంగంలో, సామాజిక ఉద్యమాల్లో ఒక మహోన్నతమైన మలుపుకు మార్గదర్శనం చేశాయి. జాతీయ స్థాయిలో బహుజన సమాజ్‌పార్టీ, మాన్యశ్రీ కాన్షీరాం, అంబేద్కర్ భావజాలం, దళిత ఫాంథర్స్, సత్యశోధక కమ్యూనిస్టు పార్టీ- శరద్‌పాటిల్, గెయిల్ ఓంవెద్, తదితర భావజాలాలు, ఉద్యమాలు దేశాన్ని ఒక్కసారిగా ముంచెత్తాయి. మండలకమీషన్ బి.సిలకు ప్రతిపాదించిన రిజర్వేషన్లను అమలు జరపాలని ఉద్యమం ఉవ్వెత్తున సాగింది.

అంతర్జాతీయంగా చూస్తే గ్లాస్‌నాస్త్, పెరిస్రోయికా క్రమంలో సోషల్ సామ్రాజ్యవాద దేశంగా భావించబడిన సోవియట్ యూనియన్ 1985లో 13 దేశాలుగా విడిపోయింది. డంకెల్ ప్రతిపాదనలు, గాట్ ఒప్పందంతో, ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రవేటీకరణ నినాదాలు ముందుకు వచ్చాయి. అమెరికా కేంద్రంగా ఏకధ్రువ ప్రపంచం ప్రాబల్యం పెరిగింది.

వామపక్ష, నక్సలైట్ ఉద్యమాలు 1985 నుండి తీవ్ర నిర్బంధాలకు గురయ్యాయి. దళిత మహాసభ, బహుజన్ సమాజ్‌పార్టీ, మండల కమీషన్ బిసి రిజర్వేషన్లు తదితర ఉద్యమాలు ముందుకు తెచ్చిన కుల సమస్య తీవ్రంగా చర్చకు దారితీసింది. 1980నుండి ముందుకు సాగుతున్న ఫెమినిజం నూతన వెలుగులో కుల సమస్య పై కొత్త వెలుగు ప్రసరించింది.

అలా వర్గదృక్పథం, కుల దృక్పథం, స్త్రీవాద దృక్పథం, జాతుల సమస్య దృక్పథం, ప్రాంతీయ అసమానతల సమస్య దృక్పథం, మైనార్టీ, ముస్లిం ప్రజల దృక్పథం, ప్రజాస్వామిక దృక్పథం తదితర దృక్పథాలు ఒకే వేదికపై వచ్చి నిలిచాయి. పరస్పరం సంఘర్షించుకున్నాయి. పరస్పరం ప్రభావితమయ్యాయి. కలిసి పని చేసే క్రమంలో తమ దృక్పథాలను, పనివిధానాలను, కార్యక్రమాలను, వ్యూహం, ఎత్తుగడలను, ప్రాధాన్యతలను,

ప్రధాన వైరుధ్యం, అప్రధాన వైరుధ్యాలు, నిర్దిష్ట వైరుధ్యాలు, సార్వజనీన వైరుధ్యాలు తక్షణ కర్తవ్యాలు తదితర అంశాలను సమూలంగా సమీక్షించుకుని పునర్నిర్వచించుకున్నారు. పునర్ నిర్మించుకున్నారు. అలా అనేక భావజాలాలు తమను తాము మార్చుకున్నాయి. మలుచుకున్నాయి. సంశ్లేషించుకున్నాయి. నూతన జవసత్వాలతో ముందుకు సాగాయి.

ఈ పరిణామాలకు రాష్ట్రంలో దళిత రచయితల కళాకారుల మేధావుల ఐక్యవేదిక భావజాలాన్ని, నాయకత్వాన్ని అందించింది. తద్వారా నూతన చరిత్రకు పురుడు పోసింది. బి.సి, ఎస్.సి, ఎస్.టి, మైనార్టీ, ముస్లిం రచయితలను కళాకారులను విద్యావంతులను ఒక్కటి చేసింది. లక్షలాది ప్రజలకు ఉత్తేజాన్ని అందించింది. దరకమే ఐక్యవేదిక రాష్ట్రంలో ఏర్పడకముందు సమాజం, సాహిత్యం, సాహిత్య విమర్శలు వేరు. దరకమే ఐక్యవేదికది వెయ్యేళ్ల తెలుగు సాహిత్యంలో, సామాజిక ఉద్యమంలో ఒక మహోన్నతమైన చరిత్ర.

సమస్త భావజాలాలను సంశ్లేషించి దరకమే ఐక్యవేదిక సమస్త వర్ణ వర్గ కుల మత లింగ జాతి ప్రాంత భాష దేశ విచక్షణలకు అసమానతలకు వ్యతిరేకంగా సామాజిక న్యాయం కోసం, సామాజిక మార్పు కోసం వర్తమానంలో సమస్త సమాన అవకాశాలకోసం నిలబడింది. నిలదీసింది. ఉద్యమించింది. తానే ఒక చరిత్రగా చరిత్రలో చెరగని ముద్ర వేసింది. దీని ప్రారంభ పరిణామాలను, చారిత్రక డాక్యుమెంట్లను ఈ మొదటి సంపుటిలో చేర్చడం జరిగింది. ఇది సమాజంలో 1977 నుండి 1995 దాకా సాగిన సామాజిక సైద్ధాంతిక సంఘర్షణను, భావజాల పరిణామాన్ని పరిచయం చేస్తుంది.

మొయిలి శ్రీరాములు నా జీవిత చరిత్రని రాయడానికి తొలుత ప్రణాళిక వేశాడు. ఇద్దరం కలిసి చర్చించి ఆయా సన్నివేశాలకు, సంఘటనలకు, పరిణామాలకు అనువుగా సుమారు 60 అధ్యాయాలుగా కొన్ని శీర్షికల, సంఘటనల, సన్నివేశాల పేర్లతో పేర్కొనడం జరిగింది. సంక్షిప్తంగా కొంత రాసిన తరువాత దృశ్యీకరణ రావడం లేదని గమనించాను. దృశ్యీకరణ రావడానికి మొయిలి శ్రీరాములు నేను జీవించిన కాలంలోకి వెళ్లడానికి మిత్రులను, స్థల కాలాలను సందర్శించి చర్చించడం అవసరం. ఆయనకు ఆ వ్యవధి లభించలేదు. అది ఆగిపోయింది.

నా డైరీలు, రాతప్రతులు పేరిట కంపోజ్ చేసిన వాటిని చూసి డా॥ మొయిలి శ్రీరాములు గారు వీటిని పుస్తకాలుగా తీసుకువస్తాను అని అన్నాడు. ఇద్దరం కలిసి చర్చించి, వర్గీకరించి మొదటి సంపుటికి ఇలా తుది రూపం ఇవ్వడం జరిగింది. ఇంకా సేకరించాల్సిన డాక్యుమెంట్లు, రికార్డులు, ఫోటోలు, కార్యక్రమాల వివరాలు, జిల్లాల వారీగా సాగిన దరకమే ఐక్యవేదిక నిర్మాణాలు, కార్యక్రమాలు తెలిపి రెండవ సంపుటికి సమగ్రతను చేకూర్చడం ఈ ఉద్యమంలో పనిచేసిన, చేస్తున్నఅందరి కర్తవ్యం.

# సంపాదకీయం

**- డా. మొయిలి శ్రీరాములు**

**విభిన్న అనుభవాలు :**

సామాజిక తత్వవేత్త బి.ఎస్. రాములు గారు 23 ఆగస్టు 1949లో కరీంనగర్ జిల్లా, జగిత్యాలలో జన్మించారు. 1967 నుండి అనేక సామాజిక అనుభవాలను పొందుతూ సమాజ పునర్నిర్మాణంలో కృషి చేస్తూ వచ్చారు. ఆర్.యస్.యస్. మొదలుకొని పీపుల్స్ వార్‌ల నిర్మాణంలోనూ, ఉద్యోగ సంఘాల, సాహిత్య సంస్థల నిర్మాణంలోనూ, వాటి పునర్నిర్మాణంలోనూ కృషి చేస్తున్నారు.

**యుద్ధంలో గాయాలు :**

1990 నుండి 2010 వరకు రెండు దశాబ్దాలుగా సామాజిక తత్వవేత్తగా బి.ఎస్. రాములు సామాజిక సైద్ధాంతిక రాజకీయ సాహిత్య రంగాలలో బలమైన ప్రభావాన్ని వేయడంతో పాటు, మలుపుతిప్పిన సంఘటనలు ఎన్నో... ఈ భావజాల యుద్ధంలో ఆయన శరీరం, మనస్సు నిండా గాయాలే... అయినా యుద్ధం నుండి బెదరలేదు. పారిపోలేదు. ముందుకే సాగారు. వెయ్యి కత్తిపోట్లకైనా జంకనివాడే వీరుడు అని సామెత. ఇది బి.ఎస్. రాములుగారికి అక్షరాల వర్తిస్తుంది. ఈ భావజాల యుద్ధం సందర్భంగా వీరు ఎదుర్కొన్న విమర్శలు, భౌతిక పరమైన దాడులు, హెచ్చరికలు, వ్యక్తిత్వ హత్యాకాండ నిండా ప్రచారాలన్నిటిని తన ఆచరణ, సిద్ధాంతాల ద్వారా పూర్వపక్షం చేయడంతో పాటు తనను వ్యతిరేకించిన వారికి కూడా గురువుగా మార్గదర్శనం చేసి తన భావాలవెంట నడిపించిన ధీశాలి బి.ఎస్.రాములుగారు. బీసీ, ఎస్సీ, సాహిత్యానికి, మైనారిటీ సాహిత్యానికి, తెలంగాణా సాహిత్యానికి బి.ఎస్. రాములు వేసిన బీజాలు మొలకెత్తి మహావృక్షాలయ్యాయి.

**బి.ఎస్. రాములుగారి భావధార :**

1990 నుండి దళిత వాయిస్ మాసపత్రికలో సీరియల్‌గా ప్రచురించబడి తాత్విక రంగంలో సంచలనం లేపి భావజాల యుద్ధానికి శంఖం ఊదిన 'గతితర్క తత్వదర్శన భూమిక' గ్రంథాన్ని 1991లో వెలువరించారు. ఇది తెలుగునాట భావజాల చర్చను మౌలిక మార్పులకు గురి చేసింది. 'గురజాడ కన్యాశుల్కంను ఇప్పుడెలా చూడాలి?', 'గతితర్కం-అంబేద్కరిజం- మార్క్సిజం', అలాగే 'అంబేద్కరిజం-సోషలిజం', 'బహుజన

తత్వం', 'ప్రేమ అంటే ఏమిటి?', 'వ్యక్తిత్వ వికాసం- సామాజిక నాయకత్వం', 'జీవితం అంటే ఏమిటి?', 'భారతీయ చరిత్ర శూద్ర దృక్పథం', 'స్వాతంత్ర్యానంతరం 60యేళ్ళ తాత్విక సామాజిక పరిణామాలు', 'సమగ్ర సామాజిక కథ-50యేళ్ల తెలుగు కథా తీరుతెన్నులు', 'సాహిత్య చరిత్రను కొత్తచూపుతో తిరగరాయాలి', 'కథలబడి-కథా సాహిత్య అలంకార శాస్త్రం', 'సామాజిక న్యాయం అంటే ఏమిటి', 'బి.సిలు సాధికారికత', 'రాజ్యం ప్రజలు', 'భారతీయ ఫ్యూడల్ అర్థంపేరే కులవ్యవస్థ', 'పెట్టుబడి,శ్రమశక్తి, నిర్వహణ సామర్థ్యం', 'కులం-వర్గం-సోషలిజం', 'బుద్ధుడు ప్రపంచంలోని తొలి సోషలిస్టు సమాజ నిర్మాత', 'అంబేద్కర్ ప్రపంచ సోషలిస్టు నిర్మాతల్లో ఒకరు', మొదలైన తాత్విక సైద్ధాంతిక రచనలు, గ్రంథాల ద్వారా ఒక మహాప్రవాహంగా విస్తరించారు.

భారతీయ చరిత్రను శూద్ర దృక్పథంతో పరిశీలించిన 'భారతీయ చరిత్ర శూద్ర దృక్పథం' గ్రంథం భారతీయ చరిత్ర నిర్మాణంలో నూతన వెలుగును ప్రసరింప చేసింది. చరిత్ర నిర్మాణంలో ఇదొక మైలురాయి. 'భారతీయ సమాజం-నేటి రాజకీయ సామాజిక పరిణామాలు', 'రాజ్యం-ప్రజలు', 'అంతర్జాతీయ పరిణామాలు- జాతీయ మానవ సంబంధాలు' మొదలైన గ్రంథాల ద్వారా రాజకీయ సామాజిక పరిణామాలను విశ్లేషించారు.

**1990 దాక 1990 తర్వాత బి.ఎస్. పరిణామాలు :**

'రాజ్యం-ప్రజలు' గ్రంథంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు, ఆయా సామాజిక రంగాలకు నూతన ఆలోచనలను, కార్యక్రమాలను, సూచనలను అందించారు. అనేక విషయాలను నూతనంగా నిర్వచించి, విశ్లేషించారు. సామాజిక ఉద్యమాల్లో బి.ఎస్. రాములు 1990 దాకా సమాజం వెంట నడిచారు. 1990 నుండి సమాజానికి ముందు పీఠిన నడిచారు. 1964 నుండి ఆర్.ఎస్.ఎస్. మొదలుకొని, 1977 నుండి దళిత, బహుజన, కార్మిక, నక్సలైట్, ట్రేడ్ యూనియన్, ఉద్యోగ సంఘాల నిర్మాణంలో క్రియాశీలంగా ఎదిగారు.

**దరకమేఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు :**

వీరు విశేష కృషి చేసి 1992లో దళిత రచయితల కళాకారుల మేధావుల ఐక్యవేదిక- 'దరకమే' ఐక్యవేదికను స్థాపించి దానికి వ్యవస్థాపక అధ్యక్షులయ్యారు. వీరి స్ఫూర్తిని స్వీకరించి 'డఫోడం' వంటి సంస్థలు ఏర్పడ్డాయి. దళిత సాహిత్య సిద్ధాంత భూమిక వేళ్ళూనుకొని సాహిత్య సృజన బలంగా ముందుకు వచ్చింది. కారంచేడు, చుండూరు ఉద్యమాల తర్వాత సమాజంలో నూతన సైద్ధాంతిక భూమికను బి.ఎస్. రాములు రూపొందించారు.

భారతీయ ఉపఖండంలో తాత్విక, సామాజిక భావజాలాన్ని, సాహిత్య, సామాజిక ఉద్యమాల్ని మలుపు తిప్పారు. డాక్టర్ కత్తి పద్మారావు బి.ఎస్.రాములు గారు ఒక తాత్విక

విశ్వవిద్యాలయం అని అందులో మనమందరం విద్యార్థులమే అని పేర్కొన్నారు. రాష్ట్రంలో భావజాలరంగంలో 1990 నుండి అందరు చేసిన కృషి ఒక ఎత్తు, బి.ఎస్.రాములు గారు చేసిన కృషి ఒక ఎత్తు అని ఆయన విశ్లేషించారు.

**తెలంగాణ ఉద్యమ భావజాల కర్తగా బి.ఎస్. :**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో 1995 నుండి సైద్ధాంతిక భూమికను అందించడమే కాకుండా ఉద్యమ నిర్మాణంలో చురుకుగా పాల్గొన్నారు. తెలంగాణపై ప్రతినెల ఒక పుస్తకం అని ప్రకటించి 20 పుస్తకాలు ప్రచురించారు. పత్రికల్లో పలువ్యాసాలు ప్రకటించి ఎప్పటికప్పుడు ఉద్యమంలో మలుపులను రికార్డు చేశారు. అనేక సూచనలు చేసి మార్గదర్శకం చేశారు.

**తెలంగాణ తల్లి రూపకర్తగా బి.ఎస్ కృషి :**

అనేక వివాదాలకు జావాబిస్తూ రెండు సంవత్సరాలు నిరంతరం కృషిచేసి అనేక రూపాలను రూపొందించి చివరకు నేటి 'తెలంగాణా తల్లి' రూపకల్పన పూర్తి చేశారు. తెలంగాణతల్లి రూపకల్పనలో విశేష కృషిచేసిన సందర్భంగా 'తెలంగాణ సంబురాలు'లో కె.సి.ఆర్.గారు స్వర్ణ కంకణం తొడిగి గౌరవించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి అనేక కార్యక్రమాలను సూచిస్తూ ముందుకు సాగుతున్నారు. 'మీ ఊరిని మీరే అధ్యయనం చేయండి' అని ఎలా అధ్యయనం చేయాలో స్వయంగా అధ్యయనం చేసి గ్రంథంగా వెలువరించారు.

ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక రంగాల పరిణామాలు, గ్లోబలైజేషన్ పరిణామాలు, గ్రామీణ, పట్టణ పరిణామాలు ఎలా సాగుతున్నాయో వాటిని ప్రజానుకూలంగా ఎలా మలుపుతిప్పాలో సూచిస్తూ ముందుకు సాగుతున్నారు.

**సాహిత్య రంగంలో కృషి :**

1990 తర్వాత బి.ఎస్. రాములుగారు విభిన్న అంశాలపై 75కి పైగా కథలు రాశారు. కథలు రాయడానికి యువతరానికి మార్గదర్శనం చేశారు. అందుకు అనేక వ్యాసాలు అలంకారశాస్త్ర గ్రంథాలు వెలురించారు. 'పాట పుట్టుక' అలంకార శాస్త్ర గ్రంథం అపూర్వం. ఇలా అనేక రంగాలలో మార్గదర్శనం చేశారు. అనేక ఉద్యమాల సిద్ధాంతకర్త.

'మమతలు – మానవ సంబంధాలు' కథల సంపుటికి తెలుగు విశ్వవిద్యాలయం పురస్కారం అందుకున్నారు. 1994లో హేతువాద రంగంలో వీరి కృషికి త్రిపురనేని రామస్వామి స్మారక హేతువాద పురస్కారాన్ని తెలుగు విశ్వవిద్యాలయం అందించింది.

ప్రవహించేపాట, బీసీ, ఎస్సీల పాటలు పేరిట 1100 పాటలను సేకరించి ప్రచురించారు. విశాలసాహితి ప్రచురణలుగా 40 దాకా యువ రచయితల రచనలను

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Bhavajala+Parinamam**

* * *